




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మూడో విడతలో
# 85.77% పోలింగ్



### ప్రజల నమ్మకమే పాలనకు పునాది



రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి: మంత్రి పొంగులేటి

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచన

ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్న హామీ

### యాదాద్రి జిల్లాలో అత్యధిక ఓటింగ్, నిజామాబాద్‌లో అత్యల్పం

### 3 విడతల ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

### వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌పై నిఘా

### సాయంత్రానికల్లా ఫలితాల వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తుది విడతలో 85.77 శాతం పోలింగ్ నమోదు కాగా, మొదటి విడతలో 84.28 శాతం, రెండో విడతలో 85.86 శాతం ఓటింగ్ జరిగింది. బుధవారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటతో పోలింగ్ ముగియగా, ఆ సమయానికి క్యూలో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు.పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించారు. చాలా చోట్ల ఉపసర్పంచ్ ఎన్నికలు కూడా బుధవారం రాత్రికల్లా పూర్తయ్యాయి. ఈ విడతలో 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ జారీ చేయగా, 394 పంచాయతీలు, 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,752 గ్రామ పంచాయతీలు, 28,410 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. సర్పంచ్ పదవికి 12,652 మంది, వార్డు సభ్యులుగా 75,725 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. రెండు పంచాయతీలు, 18 వార్డులకు ఎన్నికలు జరగలేదు. ఈ విడతలో మొత్తం 50.56 లక్షల మంది

(మిగతా 2వ పేజీలో)



## పంచాయతీ ఫలితాలపై కాంగ్రెస్‌లో హర్షం

### గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ పటిష్టంగా ఉందని రుజువైందనే అభిప్రాయం

### సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సమన్వయంతోనే ఇది సాధ్యమైందంటున్న పార్టీ వర్గాలు

### సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి సంక్షేమ పథకాలే కారణమని విశ్లేషణ

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందడంపై అధికార కాంగ్రెస్ పార్టీ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. దాదాపు 7 వేల వరకు సర్పంచ్ స్థానాలు, మెజార్టీ వార్డు స్థానాల్లో గెలు పొందడంపై పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. ాూసజవతీఅంవవఎవత్ఈ ఫలితాల ద్వారా గ్రామీుణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని రుజువైందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై పల్లె ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనమని అంటుున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇమేజ్‌కు తోడు మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య సమన్వుయం మంచి ఫలితాలను సాధించి పెట్టిందని అంచనా వేస్తున్నాయి. సంక్షేమమే బాసటగా..!గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ సాధించిన

## కాలుష్యంపై ఉక్కుపాదం.. ఢిల్లీలో కొత్త నిబంధనలు



- ఢిల్లీలోకి బీఎస్-6 ఇంజిన్‌లేని వాహనాల ప్రవేశంపై నిషేధం
- పీయూసీ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ నిలిపివేత
- పొరుగు నగరాల నుంచి వచ్చే 12 లక్షల వాహనాలపై ప్రభావం
- నిబంధనల అమలుకు 126 చెక్‌పోస్టులు, ప్రత్యేక బృందాలుపాఠశాలలు, కార్యాలయాలపై కూడా ఆంక్షలు అమలు



## బీమా రంగంలో 100% ఎఫ్‌డీఐలకు గ్రీన్ సిగ్నల్

- సబ్‌కా బీమా సబ్‌కా రక్షా బిల్లుకు పార్లమెంట్ ఆమోదం
- ప్రతిపక్ష సవరణలకు నో చెప్పిన ప్రభుత్వం
- పెట్టుబడులు, పోటీ, ఉద్యోగాలకు ఊతం



## మనది సహజ భాగస్వామ్యం

- ఇథియోపియాకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే..
- కీలక రంగాల్లో రెండు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు
- ఇథియోపియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం



# ఫిరాయింపు కేసుల్లో ఐదుగురు ఎమ్మెల్యేలకు ఊరట

### మిగిలిన ఐదుగురిపై ఇంకా పెండింగ్

### స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ ఆగ్రహం

### హైకోర్టుకు వెళ్లనున్నట్లు ప్రకటన

### సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ఘన విజయం

**14 వార్డులకు 13 వార్డులు**

**కైవసం 3,027 ఓట్లమెజార్టీ తో గెలుపు**

**గ్రామానికి చేసిన సేవలకు గ్రామ ప్రజల ఆశీర్వాదం.!**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి ఘన విజయం సాధించారు, గ్రామంలోని 14 వార్డుల్లో 13 వార్డులు కైవసం చేసుకున్న కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, గత రెండు పర్యాయాలు గ్రామాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఒక్క వార్డు కూడా గెలవలేకపోవడం విచిత్రం.! బిఆర్ఎస్ బిజెపి అలవెన్స్ లో పోటీ చేసిన పార్టీలు 14 వార్డులలో ఒక్క వార్డు మాత్రమే గెలుపొందారు, వార్ వన్ సైడ్ గా కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం జరిగింది, 3027 ఓట్లతో ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ఘన విజయం సాధించారు, ఉప్పల లింగస్వామి గ్రామానికి చేసిన సేవలు, స్ఫూర్తి ఫౌండేషన్ అందించిన మద్దతుతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీలతో 3027 ఓట్లతో విజయం సొంతం చేసుకున్న ఉప్పల లింగస్వామి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణపూర్ గ్రామం ఒక రికార్డుగా భావిస్తున్నారు, ఇది గ్రామ చరిత్రలో గొప్ప విజయం గా భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు



## స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ మిత్ర బృందం

**::: ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్, స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి చేసే వారిని గెలిపించాలని, భాగ్యనగరం నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన, నారాయణపూర్ గ్రామ విద్యావంతులు, ప్రముఖ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని, గ్రామ అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు కృషి చేయాలని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మీపై నమ్మకం ఉందని వారికి ఓటు వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు



## సంస్థాన్ నారాయణపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్నయువజన సంఘాల నాయకులు- గ్రామ పూర్వ విద్యార్థులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న గ్రామ పూర్వ విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ అభివృద్ధి చేసే వారిని గెలిపించాలని, భాగ్యనగరం నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన, నారాయణపూర్ గ్రామ విద్యావంతులు, ప్రముఖ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని, గ్రామ అభివృద్ధికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు కృషి చేయాలని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు

# మనది సహజ భాగస్వామ్యం

**ఇథియోపియాకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే..**

**కీలక రంగాల్లో రెండు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలి**

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు**

**ఇథియోపియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం**



అడిస్ అబాబా: ప్రాంతీయ శాంతి, భద్రత, అనుసంధానంలో భారత్, ఇథియోపియాలు సహజ భాగస్వామ్య దేశాలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచ శాంతి, సమానత్వం, ప్రగతి కోసం రెండు దేశాలు కలిసికట్టుగా పని చేస్తున్నాయని ఉద్ఘాటించారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మంగళవారం ఇథియోపియా చేరుకున్న ప్రధాని మోదీ బుధవారం దేశ పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. 'తేనా ఇస్టిలిన్ సలామ్' అంటూ స్థానిక భాషలో ఎంపీలకు అభివాదం చేశారు. సింహాల గడ్డగా ప్రసిద్ధి చెందిన ఇథియోపియాలో అడుగుపెట్టడం అద్భుతంగా ఉందన్నారు. ఇక్కడికి వస్తే సొంత ఇంటికి వచ్చినట్లే ఉంటుందని, తన సొంత రాష్ట్రం గుజరాత్ కూడా సింహాలకు ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ప్రధానమంత్రి హోదాలో మోదీ ప్రసంగించిన విదేశీ పార్లమెంట్లలో ఇది 18వ పార్లమెంట్ కావడం విశేషం. ఆయన మాట్లాడుతుండగా ఇథియోపియా ఎంపీలు 50 సార్లకుపైగా చప్పట్లు కొట్టి హర్షం వ్యక్తంచేశారు.

**శుభాకాంక్షలు మోసుకొచ్చా..**

"ఆఫ్రికా ఖండంలో ఇథియోపియా కీలక స్థానంలో ఉంది. హిందూ మహాసముద్రంలో భారత్ హృదయ స్థానంలో నిలిచింది. ఇరుదేశాలు సహజ భాగస్వామ్య దేశాలు. ఈ ఏడాది కుదుర్చుకున్న రక్షణ సహకార ఒప్పందంతో పరస్పర భద్రత పట్ల అంకితభావం మరింత బలపడింది. భారత్, ఇథియోపియాలు ఒక కుటుంబంగా కలిసి ఉంటున్నాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకోవడంతోపాటు ప్రపంచ సౌభాగ్యం కోసం కృషి చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత భారత్‌కు అండగా నిలిచినందుకు ఇథియోపియాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఉగ్రవాదంపై అవిశ్రాంతంగా పోరాటం కొనసాగిస్తున్నాం. ఈ ప్రజాస్వామ్య దేశాలయంలో ప్రసంగించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. 140 కోట్ల మంది భారతీయుల తరఫున శుభాకాంక్షలు మోసుకొచ్చా.

**జన్మభూమి మన కన్నతల్లి**

ప్రపంచంలో ప్రాచీన నాగరికతల్లో ఇథియోపియా కూడా ఒకటి. ఇది పాత, కొత్తల సమ్మేళనం. ఇక్కడ ప్రాచీన విజ్ఞానం, ఆధునిక ఆకాంక్షల మధ్య సమతూకం కనిపిస్తోంది. ఇదే ఇథియోపియా అసలైన బలం. భారతదేశ నాగరికత అత్యంత ప్రాచీనమైనది. పూర్తి ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తులోకి అడుగులు వేస్తోంది. భారత జాతీయ గీతం, ఇథియోపియా జాతీయ గేయం ఒకే అర్థాన్ని సూచిస్తున్నాయి. జన్మభూమిని కన్నతల్లిగా సంబోధిస్తున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలు, జన్మభూమిని కాపాడుకొనే విషయంలో అవే మనకు స్ఫూర్తిదాయకం. ఇథియోపియా అభివృద్ధిలో వేలాది మంది భారతీయ ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది. అభివృద్ధి చెందుతున్న దేశాలుగా మనం పరస్పరం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. వ్యవసాయమే మనకు వెన్నుముక. మెరుగైన విత్తనాలు, సాగునీటి సరఫరా విధానాలు, భూమిలో సారం పెంచడంపై మనం దృష్టి పెట్టాలి. కలిసికట్టుగా పనిచేయాలి.

**ప్రజాస్వామ్యం జీవన విధానం**

ఇథియోపియాలోని కీలక రంగాల్లో భారతీయ కంపెనీలు 5 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడి పెట్టాయి. దీంతో స్థానికంగా 75 వేల ఉద్యోగాల సృష్టి జరిగింది. మన భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఆ దశగానే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించాం. దీనివల్ల టెక్నాలజీ, నూతన ఆవిష్కరణలు, మైనింగ్, క్లీన్ ఎనర్జీ, ఆహార భద్రత వంటి రంగాల్లో రెండుదేశాల బంధం బలపడుతుంది. మన ఆర్థిక వ్యవస్థలకు మేలు జరుగుతుంది. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల్లో మేము సాధించిన నైపుణ్యాలు, అనుభవాన్ని ఇథియోపియాతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. భారత్, ఇథియోపియాలు నిఖార్సైన ప్రజాస్వామ్య దేశాలు. ప్రజాస్వామ్యం మన జీవన విధానం. ఇదొక ప్రయాణం. తేనీరు అంటే నాకు ఇష్టం. ఇథియోపియన్ కాఫీ, ఇండియన్ టీ తరహాలోనే మన స్నేహం చక్కటి పరిమళాలు వెదజల్లుతోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత ఇథియోపియా ఎంపీలు మోదీకి 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. పలువురు మంత్రులు, ఎంపీలతో మోదీ మాట్లాడారు. 'ఏక్ పేడ్ మా కే నామ్ పే' కార్యక్రమంలో భాగంగా మోదీ ఇథియోపియా పార్లమెంట్ ప్రాంగణంలో మొక్క నాటారు.

**మోదీకి అత్యున్నత పౌర పురస్కారం**

ఇథియోపియా ప్రభుత్వం భారత ప్రధాని మోదీకి తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'నిశాన్ ఆఫ్ ఇథియోపియా'ను ప్రదానం చేసింది. ఈ పురస్కారం అందుకున్న మొట్టమొదటి విదేశీ నాయకుడు మోదీ కావడం గమనార్హం. ఆయనను ఇప్పటిదాకా ప్రపంచవ్యాప్తంగా 28 దేశాలు తమ అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించాయి.

**మంత్రముగ్ధులను చేసిన 'వందేమాతరం'**

ప్రధాని మోదీ గౌరవార్థం ఇథియోపియా ప్రధానమంత్రి అబీ అహ్మద్ అలీ మంగళవారం ప్రత్యేక విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గురు ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం'ను శ్రుతిబద్ధంగా ఆలపించారు. ప్రధాని మోదీ సహా భారత ప్రతినిధులు ముగ్ధులయ్యారు. చప్పట్లతో అభినందించారు. ఇథియోపియా గాయకుల ఆలాపన తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రశంసిస్తూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. సంబంధిత వీడియోను సైతం షేర్ చేశారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సమయంలోనే ఈ గీతాన్ని ఇథియోపియా గాయకుల నోటి వెంట వినడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# ఫిరాయింపు కేసుల్లో ఐదుగురు ఎమ్మెల్యేలకు ఊరట

కారణంతో పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను శాసనసభ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహాచార్యులు తెలిపారు. ఈ నిర్ణయంతో డాక్టర్ తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి ఊరట లభించింది. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, డాక్టర్ సంజయ్ కేసులపై స్పీకర్ ఇంకా నిర్ణయం ప్రకటించకపోవడంతో వారి భవితపై సస్పెన్స్ కొనసాగుతోంది. స్పీకర్ చైర్మన్‌గా వ్యవహరించిన ట్రిబ్యునల్ ఇరు పక్షాల వాదనలు పూర్తిగా విన్న అనంతరం రాజ్యాంగంలోని పదో షెడ్యూల్, ఫిరాయింపుల నిరోధక చట్ట నిబంధనల మేరకు విచారణ జరిపినట్లు స్పీకర్ తెలిపారు. పిటిషన్లలో పేర్కొన్న అంశాలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు బహిరంగంగా కాంగ్రెస్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నప్పటికీ పిటిషన్లను డిస్మిస్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు ప్రకటించారు. ఇక స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ నోటీసులకు స్పందిస్తూ తాను ఇప్పటికీ బీఆర్ఎస్ సభ్యుడినేనని లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఆయన సమాధానంపై ఈ నెల 19లోగా అభ్యంతరాలు తెలపాలని స్పీకర్ గడువు విధించినట్లు సమాచారం. మిగిలిన మూడు కేసులపై గురువారం నిర్ణయం వెలువడే అవకాశముందని అసెంబ్లీ వర్గాలు వెల్లడించాయి.

# పల్లె ప్రజల తీర్పు.. కాంగ్రెస్ పతనానికి నాంది!

హెచ్చరిక గంటగా అభివర్ణించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని, హామీలు అమలు చేయకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేశారని కేటీఆర్ ఆరోపించారు. పచ్చని పల్లెల్లో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించి, హింసా వాతావరణాన్ని తీసుకొచ్చారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ కాంగ్రెస్‌కు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ తీర్పు తర్వాత రానున్న ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మరింత పతనం తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగం, బల ప్రయోగం, రాజకీయ హింసను ఎదుర్కొంటూ ప్రజల తరఫున పోరాడిన బీఆర్ఎస్ పార్టీకి పల్లె ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. ఇది సామాన్య విజయం కాదని, చరిత్రలో నిలిచిపోయే పోరాటమని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో సైనికుల్లా పోరాడిన ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు సలాం చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు. తమ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. కాగా, బుధవారం రాత్రి తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు.

# బీమా రంగంలో 100% ఎఫ్‌డీఐలకు గ్రీన్‌సిగ్నల్



న్యూఢిల్లీ, డిసెంబరు 18 : దేశంలో బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100 శాతం వరకు అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'సబ్‌కా బీమా సబ్‌కా రక్షా (బీమా చట్టాల సవరణ) బిల్లు-2025'కు పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. మంగళవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు, బుధవారం రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ప్రస్తుతం బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉండగా, ఈ బిల్లుతో ఆ పరిమితిని పూర్తిగా ఎత్తివేశారు. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో ప్రతిపక్షం ప్రతిపాదించిన పలు సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. బిల్లును మరింత లోతుగా పరిశీలించేందుకు పార్లమెంటరీ కమిటీకి పంపించాలని విపక్ష సభ్యులు కోరినా, ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చర్చకు సమాధానమిచ్చారు. బీమా రంగంలో మరిన్ని సానుకూల మార్పులు తీసుకువచ్చి ప్రజలకు విస్తృత రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇప్పటికే అనేక కీలక సంస్కరణలు అమలు చేశామని గుర్తుచేశారు. ప్రజలకు, వ్యాపారాలకు, వ్యవసాయ రంగానికి బీమా రక్షణ విస్తరిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. 100 శాతం ఎఫ్‌డీఐలకు అనుమతితో విదేశీ బీమా కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. దీని వల్ల రంగంలో పోటీ పెరిగి, కొత్త తరహా పాలసీలు అందుబాటులోకి వస్తాయని, ప్రీమియం తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. బీమా కవరేజీ విస్తరించడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆమె వివరించారు. విదేశీ పెట్టుబడులతో బీమా రంగం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, దీని ప్రయోజనాలు సామాన్య ప్రజల వరకు చేరతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.




## ఈ నెల 21న జాతీయ లోక్ అదాలత్ లిమల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 17 : జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 21 న కుషాయిగూడలోని మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ఎన్. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కోర్టు భవన సముదాయాల్లో జరిగే ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సివిల్ కేసులతో పాటు రాజీపడదగిన క్రిమినల్, వాహన ప్రమాదాలు, బ్యాంకు రికవరీ, చెక్కు బౌన్స్, భూ వివాదాల వంటి కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని సత్వర న్యాయాన్ని పొందాలని ఆమె సూచించారు.




## 16 వ డివిజన్ ను కుషాయిగూడ పేరు పెట్టాలి

కాప్రా, వార్త మిర్రర్, డిసెంబర్ 17 :

జిహెచ్ఎంసి నూతన డివిజన్లో 16 వ డివిజన్ ను కుషాయిగూడ పేరు ను పెట్టాలని కోరుతూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో నేడు జోనల్ కమిషనర్ ఆఫీస్ లో అభ్యన్తర పత్రం సమర్పించారు. ఈ అభ్యన్తరానికి మద్దతుగా అభ్యన్తరంతెలుపుతూ సిసిఎస్ అధ్యక్షులు,శివసాయి నగర్ కాలనీ అధ్యక్షులు వెంపల్లి పద్మారెడ్డి, నాగార్జున నగర్ కాలనీ అధ్యక్షులు యావపురం రవి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు సారా వినోద్ ముదిరాజ్, వైష్ణవి ఎంక్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణ, ఇంద్రనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు సారా అనిల్ ముదిరాజ్ లు వారి వారి కాలనీ ల నుండి అభ్యంతర పత్రం సమర్పించడం సమర్పించారు. ఈ కార్యక్రమానికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి చిత్తుల కిషోర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ నాలచెరువు జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.



## బీ.జేపి నుండి బీ.ఆర్. ఎస్ లోకి చేరిన కార్తిక్ కు మరియు వారి అనుచరులకు అభినందనలు...

**కొత్తగా పార్టీ లో చేరిన నాయకులను కలుపుకొని పోవాలి....**

**బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది..**

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి....**

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ లో అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ నాయకులు మల్లారెడ్డి,సంగారెడ్డి రెడ్డితో ల తో కలిసి హాజరైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ డివిజన్ బీ జె వై ఎమ్ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్ మరియు వారి అనుచరులతో సుమారు 50 మంది బీ.ఆర్. ఎస్ పార్టీ లో చేరిన సందర్భంగా వారిని అభినందిస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరటానికి యువత ముందుకు వస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీని ఆదరిస్తున్నారు అని రాబోయే కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీ.ఆర్. ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తాం అన్ని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో చారి,రాము,అన్వర్,శివ,నాగ్ రాజ్,బల్ రాజ్,సాయి, బాబు,శ్రీను,చిన్న,పవన్,అనంత రెడ్డి,అనంత రెడ్డి పాల్గొన్నారు.



## నేడు కొన్ని మండలాలకు విద్యుత్తు నిలిపివేత

మిర్యాలగూడ, డిసెంబర్ 17 :-( వార్త మిర్రర్)మిర్యాలగూడ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి మాట్లాడుతూ గురువారం రోజు మిర్యాలగూడ 220 కె.వి సబ్ స్టేషన్లో స్టేషన్ ల్ మెయింటెనెన్స్ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు బందు చేయడం జరుగుతున్నది . మిర్యాలగూడ టౌన్ వన్, టౌన్ టు, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, ఈ మండలాలకు సంబంధించిన 33 కె.వి / 11 కెవి సబ్ స్టేషన్లకు కరెంటు ఉండదు కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగ లరని కోరుచున్నాము.. ఈ కార్యక్రమంలో ఏడిఈ రవికుమార్, ఏఈలు టౌన్ టు, రవీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్, అమర్ సింగ్, బాలు, నవీన్ రెడ్డి..

# డివిజన్ల పేర్లు గజిబిజి గందరగోళం

**ప్రాముఖ్యత లేని పేర్లతో డివిజన్లు**

**రోడ్డెక్కిన ప్రజా ప్రతినిధులు,నాయకులు, ప్రజలు.. ఆందోళనలతో దద్దరిల్లుతున్న కాప్రా సర్కిల్**

**ఒక ప్రాంతం రెండు మూడు డివిజన్లు**

**చిత్రం..... భళారే విచిత్రం....**





కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 17: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 150 డివిజన్లో ఉండగా కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను కలుపుతూ 300 డివిజన్లుగా విస్తరించారు. డివిజన్ల ఏర్పాట్లు ఏ ప్రాతిపదికన చేశారో స్పష్టత లేదని, ఏర్పాటు చేసిన డివిజన్ల పేర్లు గజిబిజి గందరగోళంగా ఉన్నాయంటూ వేలాదిమంది నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు రోడ్డు ఎక్కి ఆందోళన చేస్తున్నారు. గత వారం రోజులుగా కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆందోళనలతో సర్కిల్ కార్యాలయం దద్దరిల్లుతోంది. ముఖ్యంగా కుషాయిగూడ ప్రాంతవాసులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతూ, ధర్నాలు చేస్తూ, ఒకరోజు దుకాణాలను సైతం మూసి వేసి బందు పాటించారు. దశాబ్దాల చరిత్ర గల కుషాయిగూడ ప్రాంతాన్ని విలీనం చేస్తూ చక్రిపురం డివిజన్ గా ఏర్పాటు చేశారు. కుషాయిగూడ బస్ డిపో, కుషాయిగూడ పోలీస్ స్టేషన్, కుషాయిగూడ మార్కెట్, కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా ఇన్ని రకాలుగా ప్రాముఖ్యత కలిగిన కుషాయిగూడను డివిజన్ గా ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి ప్రాముఖ్యత లేని చక్రిపురం ప్రాంతాన్ని డివిజన్ గా ఏర్పాటు చేయడం తగదంటూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. అన్ని పార్టీలు ఏకమై పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ కుషాయిగూడ డివిజన్ గా ఏర్పాటు చేయాలంటూ జిహెచ్ఎంసి కమిషనర్, నగర మేయర్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లకు వినతి పత్రం సమర్పించారు. దశాబ్దాల చరిత్ర గల కుషాయిగూడ ప్రాంత వాసుల డిమాండ్ ఇలా ఉండగా చక్రిపురం డివిజన్ గానే కొనసాగించాలంటూ ఆ ప్రాంతవాసులు వినతిపత్రం సమర్పిస్తున్నారు. చక్రిపురం డివిజన్ పేరును మారిస్తే ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తమ ప్రాంతాలకు ఎలా వస్తారో చూస్తామంటూ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు హెచ్చరించారు. కొందరు మార్చాలంటూ మరికొందరు వద్దంటూ ఆందోళన చేస్తున్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న జమ్మిగడ్డ ప్రాంతం డివిజన్ల విభజనలో భాగంగా రెండు ముక్కలుగా విడిపోయింది. జమ్మిగడ్డను డివిజన్ గా గుర్తించాలంటూ ఆ ప్రాంత వాసులు రోడ్డు ఎక్కారు. ఆందోళనలు,నిరసనలు వ్యక్తం చేశారు. డివిజన్ ఏర్పాట్లలో భాగంగా అభ్యంతరాలు స్వీకరిస్తున్న తరుణంలో ప్రాంత ప్రాముఖ్యతను పరిగణంలోకి తీసుకొని చక్రిపురం డివిజన్ ను కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలంటూ అన్ని పార్టీలు ప్రతిరోజు ఆందోళన చేపడుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పథకంగా మార్చడం దుర్మార్గం

**రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమయ్యే ప్రమాదం**

**గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్**



మిర్యాలగూడ , డిసెంబర్ 17:- (వార్త మిర్రర్) కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం .రవినాయక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, దళితులు ఐక్యంగా వామపక్షాలు, గిరిజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టం వలన గత మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది పేదలు, గిరిజనులు, దళితులు, వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందన్నారు. రాష్ట్రంలో గిరిజన గూడేలు, తండాలలో పనులు లేక సుదూర రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితిని ఉపాధి హామీ చట్టం కొంతవరకు నివారించగలిగిందన్నారు. చట్టాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలనే డిమాండ్లు వస్తున్న క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు పూనుకోవడం దుర్మార్గ చర్య అని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ చట్టం స్థానంలో ప్రభుత్వాల దయాదాక్షిన్యాలపై ఆధారపడి ఉపాధి పనులు చూపాలనే ఉద్దేశంతో పథకం రూపంలో మార్చడం బిజెప కేవలం 60 శాతమే ఇస్తాము, మిగిలినది రాష్ట్రాలు భరించాలని చెప్పడం అంటే చట్టం యొక్క లక్ష్యాన్ని పూర్తిగా కాలరాయడమేనని అన్నారు. జాబ్ కార్డుల రేషన లైజేషన్ పేరుతో ప్రస్తుతం ఉపాధి పొందుతున్న కోట్లాదిమంది కార్డులను నిర్ధాక్షణంగా తొలగించేందుకు కొత్త నిబంధన చేర్చిందని విమర్శించారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు జరుగుతున్న 60 రోజుల కాలవ్యవధి వరకు ఉపాధి పనులు నిలిపివేయాలనడం భూస్వాములు, ధనిక రైతులపై ఆధారపడమని చెప్పడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్థానంలో తెస్తున్న నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్యవాదులు, గిరిజన, ప్రజాసంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.మోహన్, లక్ష్మణ్, శేఖర్, రవి ఉన్నారు.

## నూతన సర్పంచిగా ఎన్నికైన కూరాకుల చిన్న రామయ్యను శాలువాలతో సన్మానించిన టీజి వీహెచ్పీఎస్ సంఘం

మిర్యాలగూడ డిసెంబర్ 17:-( వార్త మిర్రర్) గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయ డంక మోగించిన అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన్న రామయ్య శాలువా పూలమాలతో టిజి రాష్ట్ర వికలాంగుల సంఘం (టీజి వీహెచ్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అహ్మద్ ఖాన్ బుధవారం మిర్యాలగూడలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి అడవిదేవులపల్లి ప్రజలకు సుదీర్ఘ సేవలందిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ అడవిదేవులపల్లి అభివృద్ధిలో తన వంతు కీలక పాత్ర పోషిస్తూ వివిధ ప్రభుత్వాలలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అడవిదేవులపల్లి ప్రజలకు ప్రొసీడింగ్లు ఇస్తూ డ్రైనేజీ వ్యవస్థను సిసి రోడ్లను మెటల్ రోడ్లను వేయిస్తూ అంచలంచలుగా ఎదుగుతూ సేవలందిస్తూ నిన్న జరిగిన ఎలక్షన్ లో అత్యధిక మెజార్టీ తో ప్రజల మన్ననలు పొందుతూ విజయం సాధించారన్నారు. అదేవిధంగా కొట్ట ఆంజనేయులు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఇంతియాజ్ ఘనంగా సన్మానించారు.





## రోడ్డు ప్రమాదంలో మరణించిన వైద్య విద్యార్థినికి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు

ఎల్బీనగర్ 17 డిసెంబర్రోడ్డు ప్రమాదంలో మరణించిన హయత్ నగర్ వినాయక్ నగర్ కాలనీ కి చెందిన వైద్య విద్యార్థిని ఐశ్వర్య మృత దేహానికి మన్సురాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, డిసిసి కార్యదర్శి కొలను సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సీతారాం నాయక్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఐశ్వర్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంచి భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని మరణం ఎంతో బాధను కలిగిస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్చార్జి, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు పరామర్శించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ పేర్కొన్నారు. మధుయాష్కి సహకారంతో హయత్ నగర్ ప్రాంతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేలా చూస్తామన్నారు. నేషనల్ హైవే వారు ఇప్పటికే ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ప్రజలకు ఉపయోగం లేకుండా ఉన్నాయని, రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే వారితో మధుయాష్కీ మాట్లాడతారని పేర్కొన్నారు.



## జాతీయ రహదారి విస్తరణలో అధికారుల సమన్వయ లోపంతో ఇళ్ళు, దారుల అయోమయం

మిర్యాలగూడ డిసెంబర్ 17:-( వార్త మిర్రర్) జాతీయ రహదారి విస్తరణలో అధికారుల సమన్వయ లోపంతో ఇళ్ళు, దుకాణాలు కుల్చుకునీ పునర్నిర్మించిన అనంతరం మళ్లీ మరో 3 అడుగులు కూల్చుతామనడంతో ఇదేమి చోద్యమంటున్నారు. మిర్యాలగూడ పట్టణం గుండా కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న 60 అడుగుల రోడ్డును 84 ఫీట్లు చేస్తామని తహసీల్దార్ కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ వరకు జాతీయ రహదారి అధికారులు మార్కింగ్ చేశారు. ఆమేరకు దుకాణదారులు, ఇళ్ల యజమానులు తమ భవనాలను కూల్చుకున్నారు. మళ్లీ మున్సిపల్ అధికారులు ఇరు వైపుల 45 ఫీట్ల విస్తరణ చేస్తామని, మరో రెండున్నర నుండి మూడు అడుగుల వరకు కూల్చివేయాలని, డ్రైనేజీ నిర్మిస్తామని ఆదేశించడంతో ఇళ్ల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. జాతీయ రహదారి అధికారులు ఒక విధంగా చెబితే మున్సిపల్ అధికారులు మరో విధంగా చెప్పడంతో డబుల్ ఖర్చులు అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పష్టంగా చెప్పాలని, మరింత విస్తరణను మానుకోవాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# సికింద్రాబాద్, ముషీరాబాద్, సనత్‌నగర్‌లలో కొత్త డివిజన్ల

# డీలిమిటేషన్ అభ్యంతరాలపై ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 17 ..సికింద్రాబాద్, ముషీరాబాద్, సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో కొత్త డివిజన్ల డీలిమిటేషన్‌పై జనాభా, సరిహద్దులను పరిగణలోకి తీసుకో కుండానే వార్డుల డిలిమిటేషన్ చేయడం ఏమిటని బిజెపి నాయకులు ఆరోపిస్తూ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తగా ఏర్పడిన డివిజన్లు భౌగోళిక ప్రాంతం, జనాభా రెండింటిలోనూ గణనీయమైన అసమానతలను చూపిస్తున్నాయని వార్డుల విభజన ప్రక్రియ సజావుగా జరగలేదని బిజెపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలకు పునర్విభజనపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇష్టానుసారంగా అధికారులు జిహెచ్ఎంసి డిలిమిటేషన్ చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కొన్ని డివిజన్లు విభజించబడినప్పటికీ, 45 కంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్న మరికొన్ని విభజించబడలేదని, ఇది అసమతుల్యత, పరిపాలనా ఇబ్బందులకు దారితీస్తుందని తెలిపారు. ఈ అసమానతల ఫలితంగా ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల అంతట నుండి అనేక అభ్యంతరాలు ప్రజల నుంచి వస్తున్నాయని తెలిపారు. తార్నాక ఎర్రగుంట ప్రాంతాన్ని తార్నాకలో కలపడం సరైనది కాదన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏకరూపతను నిర్ధారించడానికి సంబంధిత అధికారులను జాగ్రత్తగా పరిశీలించాలని, వీలైనంత త్వరగా దిద్దుబాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించాలని కోరారు.సమర్థవంతమైన పరిపాలన, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం కోసం నియోజకవర్గాల న్యాయమైన, ఆమోదయోగ్యమైన సమతుల్య విభజన అవసరమని నొక్కి చెబుతూ ఈ విషయంపై జిహెచ్ఎంసి కమిషనర్, తక్షణ జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, సీనియర్ నాయకులు మేకల సారంగపాణి, కందాడి నాగేశ్వర్ రెడ్డి,రవి ప్రసాద్ గౌడ్, నాయకులు కృష్ణ మూర్తి, బండారి ఉపేందర్ యాదవ్, మల్లి కంటి వీరన్న, పోచయ్య యాదవ్, శ్యామ్, ఆదర్శ్, సుక్క గణేష్ ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓయూలో జరగనున్న భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్ సెంట్రల్ జోన్ వైస్ ఛాన్సర్ సమావేశానికి హాజరు కావాలని గవర్నర్ కు ఓయూ వైస్ ఛాన్స్ లర్ ఆహ్వానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 17.... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 2026 ఫిబ్రవరి 19 నుంచి 20 వరకు జరగనున్న భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్ సెంట్రల్ జోన్ వైస్ ఛాన్స్ లర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆహ్వానించారు. ఈ మేరకు రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిశారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సౌజన్యంతో జరిగే ఈ సమావేశం " జ్ఞానం, ఆవిష్కరణల ద్వారా స్వయం సమృద్ధ భారత్ ఆవిష్కరణ" అనే అంశంపై చర్చించనుంది. కృత్రిమ మేధ, క్వాంటమ్ సాంకేతికతను అందిపుచ్చుకునేలా ఉన్నత విద్యా సంస్థలను తీర్చిదిద్దటం, సమకాలీన పద్ధతులు, ఆవిష్కరణలు, ఉన్నత విద్యాసంస్థల్లో సాంకేతికత పరివర్తన పై రెండురోజుల పాటు ఆయా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్లు, నిపుణులు చర్చిస్తారని ఓయూ వీసీ.. ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు. ఈ సమావేశాలకు ఉపకులపతులతో పాటు డైరెక్టర్లు, ఏఐయూ సెంట్రలో జోన్ లోని అకడమిక్ నాయకత్వం పాల్గొననుంది. ఈ సమావేశాల్లో జరిగే చర్చల సారాంశం ఆధారంగా 100వ ఏఐయూ వార్షిక జనరల్ బాడీ సమావేశం, జాతీయ ఉపకులపతుల సమావేశానికి నివేదిక సమర్పిస్తారు. ఫలితంగా ఉన్నత విద్యలో జాతీయ స్థాయి విధాన నిర్ణయాల చర్చకు ఉపయోగపడుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావటం ద్వారా ఆయా విశ్వవిద్యాలయాల విద్యా నాయకత్వానికి దిశానిర్దేశం చేయాలని ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ రాష్ట్ర గవర్నర్



జిష్ణుదేవ్ వర్మను కోరారు.

# పొలస వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర పర్యటన





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండల%శీ% లోని మురళీధర అనుసంధాన గోష్నిన కేంద్రంను వ్యవసాయ కళాశాల పొలాస అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డా.తిరుపతి, అర్చన, టీచింగ్ అస్సోసియేట్ దీపిక, శ్రావణి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ( నేచురల్ ఫార్మింగ్ ) లో భాగంగా సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రాయికల్ మండలం జన్నాధాపూర్ గ్రామం లో డా. పద్మ నిర్వహిస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ క్షేత్రం పెంపకం, ఆవుల పేడ, మూత్రం ద్వారా తయారు చేస్తున వివిధ ఉత్పత్తులు గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది. ప్రకృతి వ్యవసాయం లో ముఖ్యంగా ఉపయోగించే జీవామృతం, భీజామృతం, గణ జీవామృతం తయారీ విధానం గురించి క్లుప్తంగా వివరిస్తూ విద్యార్థులకు చూపించడం జరిగినది. డా.పద్మ 5 లేయర్ పద్ధతిలో 81 రకాల మొక్కలను సాగుచేయడం జరుగుతుంది. అనంతరం అల్లిపూర్ గ్రామంలో ని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ (ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజషన్) సందర్శించి చైర్మన్ అత్తినేని శంకర్ తో ఆ సంస్థ గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా డిఆర్ డిప ను కూడా సందర్శించి మహిళా సంఘాలు వాటి పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపని లిమిటెడ్ సంస్థ డైరెక్టర్లు తిరుమల శంకర్, బొజ్జ దేవేందర్ రావు, సీఈఓ కొల్లూరి రాకేష్, కట్ట రాజేష్, మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్షురాలు అనుమల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మెస్ ఇన్ చార్జి పై ఆరోపణల్లో వాస్తవం లేదు : మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 17...ఉస్మానియా యూనివర్సిటీ పీజీ మహిళా హాస్టల్లో మెస్ ఇంచార్జి వినోద్ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడనే ఆరోపణల్లో స్పష్టత లేదని మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద స్పష్టం చేశారు.ఓయూ క్యాంపస్ లేడీస్ హాస్టల్ కేర్ టేకర్ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడనే ఆరోపణల నేప థ్యంలో బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఓయూ లేడీస్ హాస్టల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గంటన్నర పాటు విద్యార్థినులతో సమావేశమయ్యారు. కేర్ టేకర్ వినోద్ పై వచ్చిన ఆరోపణలపై నిజా నిజాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా మీడి యాలో వస్తు న్న వార్తా కథనాలపై నిజా, నిజాలు తెలుసుకునేందుకు కోఠిలోని మహిళా యూనివ ర్సిటీ కివెళ్లామన్నారు. అనం తరం ఓయూ క్యాంపస్ కి వచ్చినట్లు ఆమె వెల్లడించారు.ఉమెన్స్ కాలేజీ అమ్మాయిలు ఆరోపించినట్టుగా ఇక్కడ ఏమి జరగలేదని పలువురు విద్యార్థినులు చెప్పారని ఆమె తెలిపారు. అనంతరం తాము వర్సిటీ క్యాంపస్ లోని లేడీస్ హాస్టల్లో విద్యార్థి నులతో సమావేశమయ్యామని తెలిపారు. లేడీస్ హాస్టల్ కూడా చాలా మంది విద్యార్థినులతో మాట్లా డామని, అయితే తామెవరమూ షీ-టీమ్స్ కు ఫిర్యాదుచేయలేదని, అసలు ఎవరు ఫిర్యాదు చేశారో కూడా తెలియదని చెపుతున్నారని అన్నారు. అయితే ఇదంతా కావాలనే ఒక స్టూడెంట్ గ్రూప్ యూనియన్ కు చెందిన నాయకులు చేస్తు న్నట్లుగా తమ దృష్టికి వచ్చి నట్లు ఆమె తెలిపారు. షీ-టీమ్స్కు ఫిర్యాదు చేసిన అమ్మాయి ఐడి కూడా ఫేక్ అని చెపు తున్నారని, దీనిపై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. ఎరికి అన్యాయం జరిగిందనే విష యాలు స్పష్టంగా




తెలియ కపోతే ఎలా ముందుకు వెళతా మన్నారు. నిజంగా అన్యాయం జరిగిన అమ్మాయికి మహిళా కమిషన్ భరోసా ఇస్తుందన్నారు. ఆమె కు అన్ని విధా లుగా అండగా ఉంటామని ఫిర్యాదు చేసిన అమ్మాయి వివరాలను కూడా గోప్యంగా ఉంచుతామన్నారు. మెస్ ఇన్చార్జి తప్పు చేసి నట్లు తేలితే అతనిని కఠినంగా శిక్షిస్తామని శారద స్పష్టం చేశారు.

# ఎంఎఫ్‌లు ఇంకా పారదర్శకం..

## నిబంధనల్ని సరళతరం చేసిన సెబీ

ముంబై, డిసెంబర్ 17: క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ బుధవారం మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) నిబంధనలకు పలు సవరణల్ని చేసింది. వ్యయ నిష్పత్తి విధివిధానాల మార్పులు, బ్రోకరేజీ చార్జీలపై పరిమితుల్ని విధించింది. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో టోటల్ ఎక్స్‌పెన్స్ రేషియో (టీఈఆర్) నుంచి సెక్యూరిటీ లావాదేవీ పన్ను, స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ వంటి చట్టబద్ధ చార్జీలను వేరు చేయాలన్న ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అలాగే బేస్ ఎక్స్‌పెన్స్ రేషియో (బీఈఆర్) కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. అటు క్యాపిటల్, ఇటు డెట్ మార్కెట్లలో మదుపరుల భాగస్వామ్యం




మరింత పెరిగేలా సెబీ ఈసారి బోర్డు సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నదని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. ఎంఎఫ్‌లు మరింత పారదర్శకమయ్యాయని అంటున్నారు. ఐపీవో నిబంధనల్ని, డెట్ మార్కెట్‌లో నిధుల సమీకరణనూ సరళతరం చేస్తూ సెబీ చర్యలు చేపట్టింది.

# మొక్కజొన్న కొనుగోలులో రైతులకు మొండి చేయి చూపిన రేవంత్ రెడ్డి సర్కార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 17 : మక్కల కొనుగోలు పూర్తయి రెండు నెలలు గడుస్తున్న గానీ ఇప్పటికీ రైతుల ఖాతాలలో జమ చేయని మొక్కజొన్న డబ్బులు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు చేదోడుగా ఉంటున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని దళారులకు అప్పజెప్పి కమీషన్లు పొందుతున్న కాంగ్రెస్ నాయకులు మంత్రులు. ఇప్పటివరకు క్వింటాలు వెంబడి ఎంఎస్పి దరకంటే అధికంగా దళారులకు కట్టబెడుతూ, హమాలి ఖర్చులు 35 నుంచి 40 ఉండగా క్వింటాల్ వెంబడి 60 రూపాయలు వసూలు చేస్తున్న రాయికల్ ఏఎంసి కాంట్రాక్టర్ దళారీ మల్లికార్జున్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి. వెంటనే రైతుల ఖాతాలోపల మల్లికార్జున కు అప్పచెప్పిన మంత్రులు వారి కమిషన్లకు కక్కుర్తి పడి చేసిన వ్యవస్థ లోపల రైతులకు న్యాయం చేసి ఎక్కువగా వసూలు చేసిన పైసలు రైతుల ఖాతాలోపల జమచేసి వెంటనే మొక్కజొన్న పండించిన రైతులకు న్యాయం చేసి ప్రభుత్వం కాంగ్రెస్ అధికార ప్రతినిధులు, నాయకులు రైతుల ఖాతాలో మక్కజొన్న రూపాయలు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ ప్రెసిడెంట్ గా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం అన్నారు. ఇందులో భాగంగా ఒకవేళ రైతులకు చేయని యెడల తీవ్ర ఉద్యమం రైతుల తరపున చేస్తామని ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే ని హెచ్చరిస్తున్నాం అని భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖఅధ్యక్షులు కురుమ మల్లారెడ్డి ఒక ప్రకటన తెలిపారు



# అల్లీపూర్ లో నూతనగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 17 : జగిత్యాల జిల్లా రాయికల్ అల్లిపురం గ్రామంలోని శ్రీ అంగడి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఏంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచు గురులింగమటం వినయ్ కుమార్ ల కు వీరశైవ జంగమ సమాజం అల్లిపూర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. వీరి ఆధ్వర్యంలో గ్రామమ సశ్యాసామలంగా ఉండాలని, గ్రామంలో అభివృద్ధి పనులు చేసుకుంటూ గ్రామాన్ని అన్ని విధాల తీర్చిదిద్దాలని కోరుకుంటూ ఆశీస్సులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగడి భువనేశ్వర్, పరమేశ్వర్, రాజు, వీరయ్య, నాగనాథ్, గణేష్, రచన్, రాకేష్, వినయ్, విజయ్ కుమార్, సిద్ధూ పాల్గొన్నారు.



# కిష్టంపేట నూతన సర్పంచ్, వార్డ్ మెంబర్లను సన్మానించిన ఎంఎల్‌ఏ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 17 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపెట్ నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ అంజయ్య గౌడ్,వార్డు సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, జాన గోపి, రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# హురున్ సెల్ఫ్-మేడ్ సంపన్నుల్లో శ్రీహర్ష, నందన్ రెడ్డి

హురున్ సెల్ఫ్-మేడ్ సంపన్నుల్లో శ్రీహర్ష, నందన్ రెడ్డిన్యూఢిల్లీ, డిసెంబర్ 17: ఐడీఎఫ్‌సీ ఫస్ట్ ప్రైవేట్, హురున్ ఇండియా టాప్-200 సెల్ఫ్-మేడ్ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ది మిల్లేనియా 2025 జాబితాలో స్విగ్గీ సహ వ్యవస్థాపకులు, తెలుగువారైన శ్రీహర్ష మేజేటి, నందర్ రెడ్డి మెరిశారు. 5వ స్థానం సాధించారు. ఈ సంస్థ విలువ రూ.1.06 లక్షల కోట్లుగా ఉన్నట్టు బుధవారం విడుదలైన నివేదికలో తేలింది. కాగా, తొలి స్థానంలో గురుగ్రామ్ ఫుడ్ డెలివరీ వేదిక వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ నిలిచారు.ూాంజవతీఅంవఎవత్రూశీషవతీవస ఎవ్రూశ్రీఖఎఞ్‌తీఖఎ00:0200:00ఈయన కంపెనీ విలువ రూ.3.2 లక్షల కోట్లు. దీంతో డీ-మార్ట్ యజమాని దమానీ రెండో స్థానంలోకి పడిపోయారు. ఆయన వ్యాపారం విలువ రూ.3 లక్షల కోట్లు. అయితే ఇటీవల భారతీయ విమానయాన రంగాన్ని కుదిపేసిన ఇండిగో కంపెనీ వ్యవస్థాపకులు రాహుల్ భాటియా, రాకేశ్ గంగ్వాల్ రూ.2.2 లక్షల కోట్లతో మూడో స్థానంలో నిలిచారు. నాల్గో స్థానంలో రూ.1.1 లక్షల కోట్లతో మ్యాక్స్ హెల్త్‌కేర్ అధినేత అభయ్ సోయి ఉన్నారు.



## డిప్యూటీ కమిషనర్ కు నేషనల్ హైవే పైన ఫుట్ఓవర్ బ్రిడ్జి కోసం కృష్ణ కాంత్ వినతిపత్రం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం చందా నగర్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి వినతి పత్రం ను అందజేశారు. టి ఏ సి మెంబర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ముంబై జాతీయ రహదారి చందానగర్ బస్టాండ్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా కాలేజీలు, హాస్పిటల్స్, బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, సూపర్ మార్కెట్లు, హోల్ సేల్ షాపులు, కూరగాయల మార్కెట్లు మొదలైనవి ఎన్నో ఉన్నవి కాబట్టి వీటి అవసరాలకై ప్రజలు, విద్యార్థులు, మరియు సీనియర్ సిటిజన్స్ రోడ్డుకు ఇరువైపులా వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు కావున మీరు ఇట్టి విషయంపై వెంటనే స్పందించి ప్రజల సౌకర్యార్థం చందానగర్ బస్ స్టాప్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని భారతీయ జనతా పార్టీ తరపున కోరుకుంటున్నాము అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి , మాజీ అధ్యక్షులు రాంరెడ్డి , వెంకటేష్ , వనం శ్రీనివాస్ గుప్తా ,కృష్ణదాస్ , వేణుగోపాల్ గుప్తా , హరీష్ శంకర్ గౌడ్ ,విజయ్ ఇతరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ గా మీసాల రామచంద్రయ్య విజయం

**అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు**

**ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీర్వాదంతోనే ఈ విజయం**

**చెరుకుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా**



డిండి (గుండ్లపల్లి) డిసెంబర్ 17 వార్త మిర్రర్:

డిండి (గుండ్లపల్లి)మండలం చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ గా మీసాల రామచంద్రయ్య అఖండ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి సర్పంచ్ రామచంద్రయ్య మాట్లాడుతూ సిపిఐ మద్దతు కాంగ్రెస్ పార్టీ బలపరిచి, ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో నాపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా చెరుకుపల్లి గ్రామం కోసం తాను ప్రకటించిన మేనిఫెస్టోను తప్పక అమలుపరుస్తానని గ్రామాభివృద్ధిలో ఈ మేనిఫెస్టో ప్రత్యేకంగా ఉండబోతుందని ఆయన తెలిపారు. గ్రామ ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని, చెరుకుపల్లి ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు,తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

## చింత బావి సర్పంచ్ గా నోముల మానస సైదులు విజయం

**గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్**



దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం చింత బావి సర్పంచ్ గా నోముల మానస సైదులు విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ విజయాన్ని అందించిన గ్రామస్తులకు గ్రామ పెద్దలకు, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ పెద్దలందరూ కలిసికట్టుగా ఉండి తనను గ్రామ సర్పంచ్ గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ గ్రామ సేవే లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిని మీ ఆశీస్సులు మద్దతుతో మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా ముందుకు వచ్చినందుకు మీరు నాపై నమ్మకంతో ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా గ్రామాభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆశీర్వాదంతో చింత బావి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా ఆధునిక పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తానని వారు ధీమా వ్యక్తం చేశారు.

## అంబటి వాని గూడెం సర్పంచ్ గా హరికృష్ణ విజయం



దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ : తన గెలుపుకు సహకరించి సర్పంచిగా విజయనందించిన అంబటి వాని గూడెం గ్రామ ప్రజలకు సర్పంచ్ హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ మండలం అంబటివానిగూడెం లో బుధవారం నాడు జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలందరూ కలిసి రింగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించినందుకు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం గ్రామ అభివృద్ధి యే ప్రధాన లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు. తన వెన్నంటే ఉండి ముందుకు నడిపిన వార్డు సభ్యులకు నాయకులకు రుణపడి ఉంటానని వారన్నారు. గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు మరింత కృషి చేస్తానని వారు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ తనను నిండు మనసుతో దీవించి తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్ల పంపిణీ హర్షణీయం ..

**బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ జేపీ నగర్ కాలనీ కమాన్ వద్ద, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జి హెచ్ ఎం సి కార్మికుల కోసం బిజెపి సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దుప్పట్లను అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది, రోజు పొద్దున్న లేచి నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ, వారి సేవలకు గౌరవానివ్వడం, అండగా నిలవడమే మన కర్తవ్యమని గుర్తుచేస్తూ ఈ రోజు వారికి అండగా నిలుస్తూ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన గణేష్ ముదిరాజ్ ని అభినందించారు, మన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మన నాయకులు , కార్యకర్తలు వారికి సాధ్యమైనంత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మాజీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్, వినోద్ యాదవ్, విజయేందర్, ,నాగులు, శివారెడ్డి, రాము, బాబు, భాష శివా, మల్లేష్ శివరాజ్, సోనూ, రవీందర్, శ్రీధర్, రాహుల్ ,కాలనీ వాసులు సుమన్, మహేష్, జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

## మాదాపూర్ డివిజన్ మాతృశ్రీ నగర్‌లో బ్రహ్మకుమారీస్ 'హార్మనీ హైట్స్' కేంద్రం ప్రారంభం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మాధాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్‌లో ఏర్పాటు చేసిన హార్మనీ హైట్స్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఇశ్వరియ విశ్వవిద్యాలయం కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఓం శాంతి ఇన్‌చార్జ్‌లు, బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, కాలనీ వాసులు, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాజయోగ ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక అవగాహన, అంతరంగిక శాంతి నైతిక విలువల వ్యాప్తికి ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఇశ్వరియ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సామాజిక సౌహార్దానికి దోహదపడుతున్న ఈ సంస్థకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.అలాగే టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. "ఓం శాంతి" అనేది ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థలో విస్తృతంగా ఉపయోగించే పవిత్ర ఆధ్యాత్మిక అభివాదమని, దీనికి లోతైన అర్థం మరియు ఉద్దేశ్యం ఉందని అన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ "ఓం శాంతి" అనే పదం మనం శరీరాలు కాదు ఆత్మలమనే సత్యాన్ని గుర్తుచేస్తూ మన అసలైన స్వభావం శాంతియేనని వివరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ .. ఓం పరమాత్మను, సర్వోన్నత ఆత్మశక్తిని, శాంతి పవిత్రతల విశ్వ కంపనాన్ని సూచిస్తే, "శాంతి" మనసుకు ప్రశాంతత, సమతుల్యత మరియు సామరస్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఇశ్వరియ విశ్వవిద్యాలయం ఒక అంతర్జాతీయ ఆధ్యాత్మిక , విద్యాసంస్థగా రాజయోగ ధ్యానం ద్వారా వ్యక్తుల అంతరంగిక మార్పుకు దోహదపడుతూ ప్రపంచ శాంతి సాధనకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ సంస్థ ధ్యానం, ఒత్తిడిని నియంత్రించడం, సంబంధాల మెరుగుదల, విలువల ఆధారిత జీవనశైలిపై ఉచిత శిక్షణలు, వర్క్‌షాప్‌లను అందిస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ , బృందం ,నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిగొండ సర్పంచ్‌గా ముంత విజయలక్ష్మి-మల్లేష్ విజయం

**అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు**

**ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధి**



దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం ముదిగొండ గ్రామ సర్పంచ్ గా ముంత విజయలక్ష్మి-మల్లేష్ అఖండ విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీ బలపరిచిన ముంత విజయలక్ష్మి- మల్లేష్ లు మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో గ్రామ ప్రజల సంకల్ప బలంతో ఈ విజయాన్ని సాధించానని వారు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలోఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధానాన్ని వివరించానని గ్రామానికి ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని గ్రామ ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలనతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరిస్తానని ఈ విజయం తన వ్యక్తిగత గెలుపు కాదని, ముదిగొండ ప్రజల విశ్వాసానికి ప్రతీక మాత్రమేనని గ్రామ ప్రజల విశ్వాసానికి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. తనకు ఓటేసి గెలిపించిన గ్రామ ప్రజలకు,తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.

## పడమటి తండా సర్పంచ్‌గా దివ్య-శంకర్‌నాయక్ విజయం

**తండావాసులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్**

**ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతోనే ఈ విజయం**



దేవరకొండ డిసెంబర్ 17 వార్త మిర్రర్ ::డిండి (గుండ్లపల్లి) మండలం పడమటి తండా సర్పంచ్ గా మూనావత్ దివ్య-శంకర్ నాయక్ విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ విజయాన్ని అందించిన గ్రామస్తులకు గ్రామ పెద్దలకు, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ పెద్దలందరూ కలిసికట్టుగా ఉండి తనను గ్రామ సర్పంచ్ గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ గ్రామ సేవే లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. గ్రామ అభివృద్ధి పట్ల నా నిబద్ధతను వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల సేవ కోసం ముందుకు వచ్చిన సాధారణ వ్యక్తిని మీ ఆశీస్సులు మద్దతుతో మంచి మార్పు తీసుకురావడమే నా లక్ష్యంగా ముందుకు వచ్చినందుకు మీరు నాపై నమ్మకంతో ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా గ్రామాభివృద్ధి పారదర్శక పాలన ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరించే దిశగా పనిచేస్తానని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆశీర్వాదంతో పడమటి తండాను మరింత అభివృద్ధి దిశగా ఆధునిక పద్ధతిలో అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో పనిచేస్తానని వారు ధీమా వ్యక్తం చేశారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సి.వి.రత్నంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం



సికింద్రాబాద్, వార్త మిర్రర్, డిసెంబర్ 17 : ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం, ఓస్మానియా యూనివర్శిటీ కెమిస్ట్రీ అలుమ్ని అసోసియేషన్ ఓస్మానియా యూనివర్శిటీ కెమిస్ట్రీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, డా. జి.వి.ఎం. శర్మ ఆర్థిక సహకారంతో "విశిష్ట రిటైర్డ్ ప్రొఫెసర్ సి. వి. రత్నం గారి వారసత్వం %-% అంకితభావంతో కూడిన ఉపాధ్యాయుడు పరిశోధకుడు" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని డిసెంబర్ 17, 2025న విజయవంతంగా నిర్వహించారు.ఉదయం 9:30 గంటలకు ప్రొఫెసర్ ఎ. హరి పద్మశ్రీ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం రసాయన శాస్త్ర విభాగాధిపతి మరియు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ అయిన ప్రొఫెసర్ ఎం. విజ్జులత స్వాగత ఉపన్యాసం అందించారు.ఈ కార్యక్రమంలో మూడు ముఖ్యమైన శాస్త్రీయ ఉపన్యాసాలు నిర్వహించబడ్డాయి. "నెట్-జీరో భవిష్యత్తుకు రసాయన శాస్త్రం పాత్ర" అనే అంశంపై ప్రొఫెసర్ సాయి పి. కటికనేని తొలి ఉపన్యాసం ఇచ్చారు. "బేలిస్%-%హిల్‌మాన్ ప్రతిచర్య: నాలుగు దశాబ్దాల అనుభవం మరియు సేవలు" అనే అంశంపై ప్రొఫెసర్ డి. బసవయ్య (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) రెండో ఉపన్యాసం ఇచ్చారు. "ప్రకృతి ఉత్పత్తుల ఆధారిత క్యాన్సర్ నివారణ ఔషధాలు" అనే అంశంపై డా. అహ్మద్ కమాల్ (ఎమిరిటస్ ప్రొఫెసర్, బిట్స్ పిలానీ, హైదరాబాద్) మూడో ఉపన్యాసం అందించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ సి. వి. రత్నం గారిని ఘనంగా సత్కరించారు. ప్రముఖ విద్యావేత్తలు ఆయన బోధన మరియు పరిశోధన రంగాల్లో చేసిన విశిష్ట సేవలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రత్నం స్పందిస్తూ తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్ అకాడమిక్ కార్యక్రమాల కోసం ఓస్మానియా యూనివర్శిటీ కెమిస్ట్రీ ఫౌండేషన్ రసాయన శాస్త్ర విభాగానికి రూ.1,00,000/- విలువైన చెక్కును అందజేసింది.కార్యక్రమం చివరలో డా. ఎం. కవిత, రసాయన శాస్త్ర విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, ఉస్మానియా విశ్వవిద్యాలయం కృతజ్ఞతల తీర్మానం చేశారు.